తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
29, జూన్, 2026

## చిన్నారుల నిండు భవిష్యత్తుకు రెండు చుక్కలు..

**పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి**
**5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో, జూన్ 28 (జనంసాక్షి):** జిల్లాలో పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎం.సి.హెచ్. (మాతా శిశు ఆరోగ్య కేంద్రం)లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొంతమంది చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 46 వేల మంది చిన్నారులకు 343 పోలియో బూత్‌ల ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు వెల్లడించారు. ఏదైనా



కారణంతో బూత్‌ల వద్ద చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులను గుర్తించి, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. 5 సంవత్సరాల లోపు ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో చుక్కలు వేయించుకోలేకపోయిన వారు తమ ప్రాంతంలోని ఆశా వర్కర్‌ను సంప్రదించి చిన్నారులకు వెంటనే పోలియో చుక్కలు వేయించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, ఇతర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, చిన్నారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం నిర్మిద్దాం : మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్


**పెబ్బేరు జూన్ 28 (జనంసాక్షి):** పెబ్బేరులోని ప్రభుత్వ ఆసుపత్రి (పీహెచ్‌సీ) ఆవరణలో ఐదేళ్ల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఐదేళ్లలోపు వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. గతంలో పోలియో వ్యాధి కారణంగా అనేక మంది చిన్నారులు అంగవైకల్యానికి గురయ్యారని, అలాంటి పరిస్థితి మళ్లీ తలెత్తకుండా ఉండేందుకే ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తోందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకూడదని, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో



పనిచేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. మొదటి రోజు కేంద్రాలకు రాలేని చిన్నారులకు రేపు, ఎల్లుండి సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ సౌజన్య దిలీప్ రెడ్డి ఆరోగ్య సిబ్బంది రాజశేఖర్ పాల్గొన్నారు.

## డాక్టర్ అశ్విని దామోదర్ గారి సతీమణి మృతిపట్ల సంతాపం తెలిపిన మాజీ మంత్రి

**వనపర్తి రూరల్, జూన్ 28, (జనంసాక్షి):** మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ అశ్విని దామోదర్ గారి సతీమణి అశ్విని జయమ్మ గారి మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న నిరంజన్ రెడ్డి, డాక్టర్ అశ్విని దామోదర్ గారి కుమారుడు డాక్టర్ అశ్విని అమరేశ్వర్ ను ఫోన్ ద్వారా పరామర్శించి, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.

జయమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ తీరని దుఃఖాన్ని భరించే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా జయమ్మ గారి సేవలను స్మరించుకుంటూ, వారి మరణం కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు. దుఃఖసమయంలో తాను కుటుంబానికి అండగా ఉంటానని నిరంజన్ రెడ్డి తెలిపారు.

## దండు పాత రహదారికి మరమ్మతులు

**- పనులు ప్రారంభిన మంత్రి సోదరుడు వాకిటి శేషగిరి**

**మక్తల్, జూన్ 28 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలోని కేశవ నగర్, మారుతి నగర్ నుంచి దండు, రుద్ర సముద్రం గ్రామాలకు వెళ్లే పాత రహ



దారి పూర్తిగా బురదమయం అయిందని, బాగు చేయించాలని మంత్రి వాకిటి శ్రీహరి సోదరుడు, మాజీ ఉప సర్పంచ్ వాకిటి శేషగిరి దృష్టికి తీసుకెళ్లగా... వెంటనే స్పందించిన వాకిటి శేషగిరి.. మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మరమ్మతు పనులు చేపట్టారు. ఇందులో భాగంగా పూజలు చేసి, పనులు ప్రారంభించి, తిరిగి పాత రహదారి నుంచి సజావుగా రాకపోకలు సాగించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరితోపాటు, సోదరుడు వాకిటి శేషగిరి కి ఆ ప్రాంత వాసులు ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో తిరుపతి నర్సింహులు, బోయ నర్సింహ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కుమార్తెలకు పోలియో చుక్కలు

**మెదక్ జూన్ 28 (జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ దంపతులు తన 10 నెలల ఏకాంషి, అద్వీత,కుమార్తెలకు క్యాంపు కార్యాలయంలో పల్స్ పోలియో 0.5 కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించారు. జిల్లాలో 5 ఏళ్ల లోపు వయస్సు గల పిల్లలు ఎవరూ వదలకుండా పోలియో చుక్కలు వేయించడమే మన



లక్ష్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నవ్య, ఏఎన్ఎం రాణి తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత రెడ్డి

**వెల్దుర్తి, జూన్ 28 (జనంసాక్షి):** మండల కేంద్రమైన వెల్దుర్తి లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ. ప్రతి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పకుండా పల్స్ పోలియో చుక్కలను వేయించాలని అన్నారు. నేటి నుండి మూడు రోజులపాటు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లల బంగారు భవిష్యత్తును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్. మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్. మాజీ ఎంపీటీసీ మోహన్ రెడ్డి. నాయకులు అశోక్ రెడ్డి ప్రతాప్ రెడ్డి. జలాల్పూర్ సర్పంచ్ సర్పంచ్ రంగి కృష్ణ. పార్టీ కార్యకర్తలు నాయకుల తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం రెండు చుక్కలు

**- జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ ఎం.గిరీష్**

**జడ్చర్ల, జూన్ 28 (జనంసాక్షి):**
ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం, పోలియో రహిత భారతదేశం కోసం ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ ఎం. గిరీష్ పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన



పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కమిషనర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల లోపు వయసున్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయని, వారి ఆరోగ్యవంతమైన జీవనానికి, బంగారు భవిష్యత్తుకు ఇవి ఎంతో తోడ్పడతాయని వివరించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో జమ్మలమ్మ గుడి నిర్మాణం కోసం భూమి పూజ సర్పంచ్ మద్దిలేటి

**శ్రీరంగాపూర్, జూన్ 28 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో జమ్మలమ్మ గుడి నిర్మాణం కోసం భూమి పూజ చేసిన శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ మద్దిలేటి తోపాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పృథ్వీరాజ్,సేరుపల్లె మాజీ సర్పంచ్ లక్ష్మణ్, పెంటయ్య, బొక్కలయ్య, వెంకటయ్య,సాయన్న,సొప్పరి రమేష్,



గోవిందు,సూరి,కృష్ణయ్య, శేఖర్,తదితరూలు పాల్గొనడం జరిగింది.

## పల్స్ పోలియోను పరిశీలించిన ఉప వైద్యాధికారిణి లక్ష్మీ శైలజా



**న్యాల్‌కల్, జూన్ 28, (జనంసాక్షి):** పల్స్ పోలియో కార్యక్రమాన్ని జహీరాబాద్ డివిజన్ ఉప వైద్యాధికారిణి లక్ష్మీ శైలజ పరిశీలించారు. ఆదివారం న్యాల్ కల్ మండలం, మిర్జాపూర్ (బి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొనసాగుతున్న..పల్స్ పోలియోను పరిశీలించారు. స్థానిక ఆసుపత్రి పరిధిలోని 2097 గురు చిన్నారులకు గాను దాదాపు 85 శాతం పల్స్ పోలియో కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ మేరకు 23 పోలియో కేంద్రాలకు గాను 95 గురు సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఈ నెల 29న పల్స్ పోలియో కార్యక్రమాన్ని శతశాతం పూర్తి చేయాలని స్థానిక వైద్య సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో సి హెచ్‌ఓలు మొగులయ్య, రవికుమార్, సిబ్బంది గోవర్ధన్, పాల్గొన్నారు.

## మంత్రికి స్వాగతం పలికిన కాంగ్రెస్ యువ నాయకులు



**నర్సాపూర్, జూన్ 28 (జనంసాక్షి):**
నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరవుతున్న సందర్భంలో ఆదివారం నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు ఉసిరిక పల్లి కృష్ణ గౌడ్ మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఘన స్వాగతం పలికి శాల్వాతో సన్మానించారు. ఆయన వెంట నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి పులిమామిడి నవీన్ గుప్తా వెంకట్రాంరెడ్డి నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## నిండు జీవితానికి రెండు చుక్కలు..

**- పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభం..**



**రామచంద్రపురం, జూన్ 28(జనంసాక్షి):** నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని రామచంద్రపురం శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నాగేష్ హాజరై ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించడంలో పల్స్ పోలియో కార్యక్రమం కీలకమని అన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భారతీనగర్‌లో పల్స్ పోలియో చుక్కలు



**రామచంద్రాపురం,జూన్ 28(జనంసాక్షి):** భారతీనగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీ బస్తీ దవాఖానా, ఎల్ఐజీ కాలనీ సొసైటీ కార్యాలయం సమీపంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డాక్టర్ ఆశుతోష్, ఏఎన్ఎంలు యమున, సారా, ఎల్ఐజీ కాలనీ అధ్యక్షుడు యాదగిరి రెడ్డి, మైనారిటీ సీనియర్ నాయకుడు గౌస్, నరసింహతో పాటు ఇతర నాయకులు, వైద్య సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాయిని జలాల్ పూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**- మెదక్ లైఫ్ కేర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో...**

**కొల్చారం, జూన్ 28 (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని నాయిని జలాల్ పూర్ గ్రామంలో పాలకవర్గం ఆధ్వర్యంలోమెదక్ లైఫ్ కేర్ సూపర్ స్పెషల్టి హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఉచితంగా ఈసీజీతో పాటు, బీపీ, షుగర్ తదితర రక్తపరీక్షలు చేశారు.ఈ మెగా వైద్య శిబిరంలో లైఫ్ కేర్ మెదక్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వైద్యులు ఫిజీషియన్ డాక్టర్ ముజిబ్, డాక్టర్ గౌతమ్, డాక్టర్ అంజలి, డాక్టర్ జీవనజ్యోతి, డాక్టర్ చక్రవర్తి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు..అదేవిధంగా ప్రజలకు ఉచితంగా ఈసీజీ, రక్తపోటు (బీపీ), షుగర్ పరీక్షలు, ఇతర అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు తగిన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. సామాజిక సేవ చేయాలనే సంకల్పంతో




గ్రామంలో పెద్ద ఎత్తున ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గ్రామంలో ఏర్పాటు చేసినట్లు హాస్పిటల్ ఎండి నదీమ్, మహమ్మద్ మన్సూర్ తెలిపారు.ఈ శిబిరం ద్వారా నాయిని జలాల్ పూర్ గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మెగా వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు వినియోగించుకున్నారనీ హాస్పిటల్ ఎండి నదీమ్ తెలిపారు.

## లేగ దూడ మృతి...



**నర్సాపూర్, జూన్ 28 (జనంసాక్షి):** అడవి జంతు దాడిలో లేగ దూడ మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని అడవి జంతువు పాద ముద్రలు ఆధారంగా లేగ దూడపై దాడిచేసిన అడవి జంతు హైనాగా అటవీశాఖ అధికారులు నిర్ధారించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ రేంజ్ అధికారి దివ్య మాట్లాడుతూ పశువుల కాపర్లు తమ పశువులను దూరంగా పంట పొలాలలో కాకుండా సరైన రక్షణ కంచ ఉన్న గ్రామానికి దగ్గరలో తమ పశువులను ఉంచుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె గ్రామస్తులకు సూచించారు. ఇట్టి పరిశీలనలో అటవీశాఖ సెక్షన్ అధికారి సాయిరాం బీట్ అధికారిని రజిని సిబ్బంది గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

**- టీజీఐఐసీ ఛైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి**

**సంగారెడ్డి, జూన్ 28 (జనంసాక్షి):**
పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించడం అందరి బాధ్యత అని టీజీఐఐసీ ఛైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని ఇందిరానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలే రక్షణ కవచమని అన్నారు. జిల్లాలోని ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి పల్స్ పోలియో కార్యక్రమంలో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం తల్లిదండ్రులందరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు



నిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.లలిత కుమారి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ వనితా సంతోష్, కౌన్సిలర్లు, వైద్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ తమవంతు సహకరించాలి



**మెదక్ మున్సిపాలిటీ జూన్ 28, (జనంసాక్షి):** దేశవ్యాప్త పల్స్ పోలియో కార్యక్రమంను ఆదివారం మెదక్ పట్టణంలోని 14, 15వ వార్డులలో ఏర్పాటు చేసిన కేంద్రాలను ఆయన సందర్శించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ.. చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ ఎంతో అత్యవసరమని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో మహమ్మారిని దేశం నుండి పూర్తిగా తరిమికొట్టేందుకు ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. వార్డుల పరిధిలో ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేసుకోకుండా విస్మరణకు గురికావద్దని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**- వట్టిపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లేటి శ్రీధర్ గుప్తా**

**రేగోడ్, జూన్ 28 (జనంసాక్షి):**
పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఆ దిశగా నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు చిన్నారులకు వేయించాలని వట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లేటి శ్రీధర్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రమైన రేగోడు లోని బస్టాండ్ సమీపంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు మీ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తుని కాపాడాలని జీరో నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని చిన్నారుల



తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారులకు
## పోలియో చుక్కలు.. దవాఖానకు ఫర్నిచర్ అందజేత





రామచంద్రాపురం, జూన్28 (జనంసాక్షి): పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాల్వ గడ్డ రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం తెల్లాపూర్ గ్రామంలోని పల్లె దవాఖాన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో రాజిరెడ్డి, గట్టుపల్లి పండు, వాసుదేవ్‌తో పాటు ఆర్‌కే ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం హెల్త్ అసిస్టెంట్ పద్మ విజ్ఞప్తి మేరకు ఆర్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్లె దవాఖానకు అవసరమైన ఫర్నిచర్, స్టేషనరీ సామగ్రిని అందజేశారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు.

## మండలంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం





సదాశివపేట, జూన్ 28 (జనంసాక్షి): మండలవ్యాప్తంగా ఆదివారం జాతీయ పల్స్ పోలియో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామపంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక పోలియో బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. జూన్ 29, 30 తేదీల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి మిగిలిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం



సదాశివపేట, జూన్ 28 (జనంసాక్షి): మండల వ్యాప్తంగా ఆదివారం జాతీయ పల్స్ పోలియో దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామపంచాయతీలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక పోలియో బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. జూన్ 29, 30 తేదీల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి మిగిలిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ల అభివృద్ధికి రూ.40 కోట్ల నిధులు

**- హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

పుల్కల్, జూన్ 28 (జనంసాక్షి): సంగారెడ్డి జిల్లాలో రహదారుల అభివృద్ధి, మరమ్మతులు, విస్తరణ పనుల కోసం ప్రభుత్వం రూ.40 కోట్ల నిధులను మంజూరు చేసింది. అందులో భాగంగానే ఆందోల్ మండలం సంగుపేట నుంచి పుల్కల్ మండల్ పోచారం వరకు, అలాగే మిన్పూర్ చౌరస్తా నుంచి ముదిమాణిక్యం వరకు 40 కోట్ల నిధులు మంజూరయ్యాయి. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధులతో డబల్ లైన్ బిటి రోడ్డు వేయనున్నారు. ప్రధాన రహదారులు,గ్రామీణ రోడ్లను మెరుగుపరచడంతో పాటు దెబ్బతిన్న రహదారులను మరమ్మతులు చేయనున్నారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి పనులను ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు.
నిధుల మంజూరుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకు మండల పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. రహదారుల అభివృద్ధితో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందడంతో పాటు గ్రామాలు, పట్టణాల మధ్య రాకపోకలు సులభతరం కానున్నాయి.

### గ్రామాభివృద్ధే లక్ష్యం :
## తెర్పోల్‌లో రూ.8 లక్షల ఓపెన్ డ్రైన్ పనులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ శంకుస్థాపన





కొండాపూర్, జూన్ 28 (జనంసాక్షి): గ్రామాల సమగ్ర అభివృద్దే తన ధ్యేయమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. కొండాపూర్ మండలంలోని తెర్పోల్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.8 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఓపెన్ డ్రైన్ నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ సతీష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినందుకు ఎమ్మెల్యేకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. అధికార--ప్రతిపక్ష భేదం లేకుండా నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న నిరెడి భిక్షపతి నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే పరామర్శించారు. అలాగే చెల్లగోపులారం గ్రామంలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు మ్యాకం విఠల్, ఉప సర్పంచ్ మల్లేశం, మాజీ ఎంపీటీసీ మోహన్ గౌడ్, సదాశివపేట మండల పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు, దాకూరి శేఖర్, మన్సూర్, సర్పంచ్ రామ్ చందర్, మోహన్, కృష్ణ, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ ఎంపీటీసీ అనంత రాములు గౌడ్, వార్డు సభ్యుడు శివయ్య, రాజు, మాజీ ఎంపీటీసీ రామదాసు, శ్రీను, విష్ణు, శివరాములు, శ్రీకాంత్ రెడ్డి, మహేసుబ్, మహమద్ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం అందరి బాధ్యత

**- చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం**
**- పల్స్ పోలియో చుక్కలు విజయవంతం**



కోహీర్, జూన్ 28 (జనంసాక్షి): సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు మరియు ప్రత్యేక పోలియో బూత్‌లలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో నిరోధక చుక్కలను పిచరాగడి పాత తాండ గ్రామ పంచాయతి ఆవరణలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్, డాక్టర్ అధికారులు, గ్రామస్తులు ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఏ చిన్నారి కూడా మిగిలిపోకుండా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సజ్జాపూర్‌లో అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమానికి, సహకరించాలని అధికారులు కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పోలియో కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగిందని, ఆరోగ్య శాఖ సిబ్బంది విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కోహీర్ మున్సిపాలిటీ పరిధిలో ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేసుకోకుండా ఉండిపోకూడదనే లక్ష్యంతో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు శ్రమిస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తు తరాలను ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న ఇలాంటి కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, వైద్య అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు తల్లులు పాల్గొన్నారు.

## గోడిగార్‌పల్లిలో ఘనంగా పల్స్ పోలియో డ్రైవ్..

**- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన సర్పంచ్ వార్ల ప్రభావతి**



మొగుడంపల్లి,జూన్ 28(జనంసాక్షి): పల్స్ పోలియో డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా గోడిగార్‌పల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ వార్ల ప్రభావతి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వార్ల ప్రభావతి మాట్లాడుతూ, చిన్నారులను పోలియో బారిన పడకుండా రక్షించేందుకు ముందుజాగ్రత్త చర్యగా పోలియో చుక్కలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు చిన్నారులకు సమీపంలోని పల్స్ పోలియో కేంద్రాల్లో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, లాలప్ప, సిద్దయ్య, రాజు, చంద్రయ్య, రవి, కృష్ణ, మహేష్, వైజప్ప, విఠల్ నాయకులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**- మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి**



అల్లాదుర్గం, జూన్28 (జనంసాక్షి): నిండు జీవితానికి రెండు చుక్కలు చిన్నారులకు వేయించాలని వట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి అన్నారు . మండల పరిధిలోని రాంపూర్ గ్రామం లో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిండు జీవితానికి రెండు చుక్కలు మీ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తుని కాపాడాలని జీరో నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని చిన్నారుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి, గ్రామ సర్పంచ్ ,గోపాల్ రెడ్డి ,అల్లాదుర్గం పీ ఎచ్ సి వైద్యురాలు డా ,సారిక, మాజీ సర్పంచ్ వెంకట్ రామ్ రెడ్డి, ఉప సర్పంచ్ సాయిలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, షరీఫ్, శ్రీను, దుర్గయ్య, ఆశ వర్కర్ లక్ష్మి, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

# చుక్కల మందుకు చక్కని స్పందన...

**- నంగునూరులో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**నంగునూరు, జూన్ 28 (జనంసాక్షి):** పోలియో నిర్మల కోసం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమానికి నంగునూరు మండలంలో ఆదివారం చక్కని స్పందన లభించిందని రాజగోపాల పేట, గట్ల మల్యాల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ శివకుమార్‌లు అన్నారు. ఆదివారం మండలంలోని రాజగోపాలపేటలో గ్రామంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ ప్రారంభించారు. నంగునూరులో నీ బురుజు వద్ద ఏర్పాటుచేసిన పోలియో బూత్ లో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. బస్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి చిన్నారులకు చుక్కలు వేశారు. ఆయా గ్రామాల జరిగిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచులు ప్రారంభించారు. గట్ల మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో1334 మంది. 0-5 సంవత్సరాల పిల్లలకు గాను లక్ష్యానికి మించి 1339మంది పిల్లలకు చుక్కలు వేసినట్లు వైద్యాధికారి శివకుమార్ తెలిపారు.

అలాగే రాజగోపాలపేట పిహెచ్‌సి పరిధిలో 1401 మంది 0-5 మంది పిల్లల గాను 1390 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు రాజగోపాలపేట వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయా పీహెచ్ సీల సి హెచ్ ఓ లు భాస్కర్, ఎల్లవ్వ, స్వామి, కనకయ్య, ఏఎన్‌ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశావర్కర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు...

**- 5 లోపు ప్రతి చిన్నారులకు పోలియో చుక్కలు తల్లిదండ్రులు సహకరించాలి...**

**- మున్సిపల్ చైర్‌పర్సన్ / వైస్ చైర్మన్**

**నర్సాపూర్, జూన్ 28 (జనంసాక్షి):** 5 సంవత్సరాలలోపు ప్రతి చిన్నారులకు ప్రతి సంవత్సరం జూన్ 28న వేసే రెండు పోలియో చుక్కలే వారి నిండు జీవితానికి ఎంతో మేలు చేస్తుందని నర్సాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మాచునూరి లక్ష్మీ రాజు యాదవ్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్ యాదవ్‌లు అన్నారు చిన్నపిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమం లో భాగంగా ఆదివారం నర్సాపూర్ ఆర్టీసీ



బస్టాండ్ ఆవరణలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో సర్పంచ్ గుండె శివకుమార్ రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్ గొల్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ యువ నాయకులు ఉసిరిక పల్లి కృష్ణ గౌడ్ నత్నయపల్లి గ్రామ సర్పంచ్ ఉదయ్ కుమార్ మద్దూర్ సర్పంచ్ శివకుమార్ చిప్పల్ తూర్పు గ్రామ సర్పంచ్ సుధాకర్‌ల వారివారి ఆధ్వ ర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తమ పిల్లల జీవితాలు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంటాయని ఇలాంటి కార్యక్రమాలలో తల్లి దండ్రులు పాల్గొని తమ పిల్లల బంగారు భవిషత్తుకు బాటవెయ్యాలని సర్పంచులు కోరారు.

# రూ:1.87 కోట్ల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కుల అందజేత



**న్యాల్‌కల్, జూన్ 28, (జనంసాక్షి):** గత కొంతకాలంగా ఎదురుచూస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎట్టకేలకు చెక్కులను పంపిణీ చేశారు. 2025/26 ఆర్థిక సంవత్సరాని గాను మండలంలోని 187 గురు లబ్ధిదారులకు ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని ఓ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమంలో ఎంపీ సురేష్ కుమార్ షట్కార్, జహీరాబాద్ ఆర్డీఓ దేవుజాలు అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ మేరకు న్యాల్ కల్ మండలంలో 187 గురి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు గాను ఒక్కొక్కరికి రూ:1.00116 లక్షల మేర చెక్కును అందజేశారు. మండలంలోని187 గురు లబ్ధిదారులకు గాను రూ:1.87 కోట్ల మేర మంజూరయ్యాయి. షాదీ ముబారక్ 52, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు ఎస్సీ 51, ఎస్ టి 6, బీసీ 78 మేరకు మంజూరయ్యాయి. మంజూరై చెక్కులు పొందని లబ్ధిదారులకు త్వరలోనే అందజేయనున్నట్లు తహసిల్దార్ ప్రభువులు తెలిపారు. కార్యక్రమంలో ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.భాస్కర్ రెడ్డి, న్యాల్ కల్ సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, కాంగ్రెస్ నాయకులు యాదవరావు పాటిల్, బసవరాజ్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

# బోరు బావుల వద్ద వరుస వైర్ల దొంగతనాలు

**- పోలీసుల నిఘా వైఫల్యమేనా..?**

**- రైతుల్లో పెరుగుతున్న భయాందోళన**

కొండాపూర్లో జూన్ 28 (జనంసాక్షి): మండలంలోనీ గుంతపల్లి, గొల్లపల్లి, మన్సాన్‌పల్లి, చెర్లగోపులారం, తెర్పోల్ గ్రామాల శివార్లలోని వ్యవసాయ బోరు బావుల వద్ద కరెంటు వైర్ల దొంగతనాలు వరుసగా జరుగుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవి కాలం నుంచి ఇప్పటివరకు పలుమార్లు చోటుచేసుకున్న ఈ చోరీలపై పోలీసులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు నిందితులను గుర్తించి అరెస్ట్ చేయకపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆరుకాలం శ్రమించి పండించిన పంటలకు నీరు అందించే బోరు బావుల వద్ద కరెంటు వైర్లు అపహరణకు గురవుతుండటంతో రైతులకు వేల రూపాయల మేర ఆర్థిక నష్టం వాటిల్లుతోంది. దొంగతనాల కారణంగా సాగునీటి సరఫరా నిలిచిపోవడంతో పంటల నిర్వహణకు అంతరాయం ఏర్పడుతోందని రైతులు వాపోతున్నారు. అంతేకాకుండా రాత్రి వేళల్లో పొలాలకు వెళ్లాలంటే ప్రాణభయం వెంటాడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరుస దొంగతనాలు జరుగుతున్నప్పటికీ గ్రామాల శివార్లలో పోలీసుల రాత్రి గస్తీ, పెట్రోలింగ్ తగిన స్థాయిలో లేకపోవడం వల్లే దొంగలు రెచ్చిపోతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. చోరీల నివారణలో పోలీసుల నిఘా వ్యవస్థ విఫలమైందనే అభిప్రాయం గ్రామస్థుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులపై కఠిన నిఘా ఉంచి బోరు బావుల వద్ద జరుగుతున్న వైర్ల దొంగతనాలకు అడ్డుకట్ట వేయాలని రైతులు, గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. దొంగలను త్వరితగతిన పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ..



**సదాశివపేట, జూన్ 28(జనంసాక్షి):** సీఎం సహాయనిది పేదల పాలిట వరమని సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం సదాశివపేట మండలంలోని వెల్టూరు, పొట్టిపల్లి గ్రామాలకు చెందిన మల్లన్న, దామయ్య ఇద్దరు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను అందజేశారు. ప్రభుత్వం అందజేసే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్,కంబాలపల్లి సర్పంచ్ ఇందూరి భరతమ్మ బాబు పాల్గొన్నారు.

# కామారం తండాలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టా



**చిన్న శంకరంపేట్, జూన్28 (జనంసాక్షి):** మండలంలోని కామారం తండాలో ప్రతిష్టాపన కార్యక్రమం లో రెండవ రోజు లో భాగంగా ఈరోజు ఆవాహిత దేవత పూజ, మండ పారాదన గణపతి రుద్ర ఆంజనేయ స్వామి దేవత మూల మంత్ర సహిత పంచసూక్త హోమాలు ఆహ్వానం చేయడం జరిగింది. సాయంత్రం దేవత హోమం, ధాన్యదివాసం, ఫల దివాసం, పుష్ప దివాసం, శయాది వాసం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ నాయక్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నీటి సమస్య తీర్చిన సర్పంచ్



**చిన్న శంకరంపేట్, జూన్ 28(జనంసాక్షి):** మండలంలోని కామరం తండాలో నీటి సమస్యలను దృష్టిలో పెట్టుకొని సర్పంచ్ హలావత్ మోహన్ నాయక్, పాలకవర్గం వారి ఆధ్వర్యంలో కొత్త సింగిల్ ఫేస్ మోటర్ ను తీసుకొచ్చి నీటి సమస్యలను తీర్చడం జరిగింది. పూజారులతో పూజలు చేయించడం జరిగింది. నీటి సమస్యలు తీర్చినందుకు పాలకవర్గానికి తాండవాసులు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ విజయ, వార్డ్ మెంబర్లు పి.మోహన్, హెచ్ గోపాల్, హెచ్ వినోద్, జి చందర్, బి.మోహన్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి లు తాండ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మాతను దర్శించుకున్న మండల గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్

**- గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మకు బోనాలు**



**కొల్చారం, జూన్ 28 (జనం సాక్షి):** రేణుకా మాతా కటాక్షంతో ప్రజలందరూ చల్లగా ఉండాలని మండల గౌడ సంఘం అధ్యక్షులు అప్పాజీపల్లి సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజినీ) అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. మండల పరిధిలోని అంసానిపల్లి గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయం లో ఆదివారం ప్రత్యేక పూజలు చేసి అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్నారు.

ఆలయ పురహితులు కిరణ్ కుమార్ శర్మ వేద మంత్రముల మధ్య ఉదయం లంద పూజ జోగు అడుగుట అనంతరం సాయంత్రం పోచమ్మకు బోనాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మండల గౌడ సంఘం అధ్యక్షుని తో పాటు మాజీ సర్పంచ్ శ్రీధర్ గౌడ్, జర్నలిస్టులు రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంగాపురం నర్సాగౌడ్, వెంకట్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, యాదగిరి గౌడ్, రామాగౌడ్, సత్త గౌడ్, రవీందర్ గౌడ్, చంద్రం గౌడ్, శ్రీశైలం గౌడ్, రామస్వామి గౌడ్, కిష్టగౌడ్,యాదగిరి గౌడ్, సత్యనారాయణ గౌడ్,ముఖ్య నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## కనకదుర్గ అమ్మవారికి మాజీ కార్పొరేటర్ ప్రత్యేక పూజలు..



**రామచంద్రాపురం, జూన్ 28 (జనంసాక్షి):** భారతినగర్ డివిజన్‌లోని మ్యాక్ సొసైటీలో జరుగుతున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి 8వ వార్షికోత్సవ మహోత్సవాల్లో మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గౌరవ అధ్యక్షులు నందగోపాల్, సత్యనారాయణ, అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు యాదగిరి, నరసింహారావు, కమిటీ సభ్యులు సుధాకర్, విజయ్, సంతోష్, రవి, రామకృష్ణ, భాను, సాయి తదితరులు సింధు ఆదర్శ్ రెడ్డిని శాలువాతో సత్కరించి, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, భక్తులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ఆసుపత్రి ఆధ్వర్యంలో.. గ్రామాల్లో ఉచిత వైద్య సేవలు



**వెల్దుర్తి, జూన్ 28 (జనంసాక్షి):** గ్రామాలలో నిరుపేదలకు సేవలు అందించేందుకే మెగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నానని నిర్వహిస్తున్నామని శ్రీ మహాలక్ష్మి నర్సింగ్ హోమ్ నిర్వాకుడు నరేందర్ గుప్త తెలిపారు. ఆదివారం మండలంలోని హస్తాల్పూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి ప్రారంభించారు. వైద్యులు శ్రీకాంత్ రాజు మధులు వంద మంది రోగులకు ఉచిత వైద్య పరిశీలందించి మందులు పంపిణీ చేశారు కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం..




**పెద్ద శంకరంపేట, జూన్ 28 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేట మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అయినట్లు పెద్ద శంకరంపేట మండల వైద్యాధికారి షర్ఫోద్దిన్ తెలిపారు.. పెద్ద శంకరంపేట తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఐదు సంవత్సరాలు ఒక చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు.. పెద్ద శంకరంపేట ప్రయాణ ప్రాంగణంలో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు ఆయన వివరించారు. మండల పరిధిలో అన్ని గ్రామాల్లో చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సిబ్బంది సాయిలు. వెంకటేశం. యాదయ్య ఏఎన్ఎంలు. ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ"(సర్) ను వేగవంతం చేయండి

**- జహీరాబాద్ ఆర్డిఓ దేవుజా ఆదేశం**



**న్యాల్‌కల్, జూన్ 28, (జనంసాక్షి):** రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు కొనసాగుతున్న.."ప్రత్యేక సమగ్ర సవరణ" (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్) సర్ కార్యక్రమాన్ని మరింతగా వేగవంతం చేయాలని, నిర్దేశించిన గడువులోపే సర్ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని, మండలంలో సర్ కార్యక్రమ ప్రక్షాళన మందకోడిగా కొనసాగడం ఎంత మాత్రం సరికాదని, ఏమాత్రం అలసత్వం వహించిన శాఖపరమైన చర్యలు తప్పవని జహీరాబాద్ ఆర్డిఓ దేవుజా స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని హద్నూర్ గ్రామంలో కొనసాగుతున్న సర్ ప్రక్షాళన కార్యక్రమాన్ని పరిశీలించారు. మండలంలో సర్ ప్రక్షాళన కార్యక్రమాన్ని మరింతగా వేగవంతం చేసేందుకు స్థానిక సర్ ప్రక్షాళన అధికారుల బృందం దృష్టి సారించాలని ఆర్డీఓ ఆదేశించారు. ప్రక్షాళనతో అనర్హత ఓట్లను తొలగించేందుకు బిఎల్వో లు, బిఎల్ఏలు మరింతగా దృష్టి సారించి వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈనెల 25న ప్రారంభమైన ప్రక్షాళన జులై 24 లోపు ప్రతి ఇంటింటికి వెళ్లి "ప్రత్యేక సమగ్ర సవరణ" చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ ఐ శ్యామ్ రావు, బిఎల్ఓలు, బిఎల్ఏలు పాల్గొన్నారు.

## గుమ్మడిదలలో ఘనంగా జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం

**- 2,521 మంది చిన్నారులకు పోలియో చుక్కలు.. మిగిలిన వారికి ఇంటింటికీ ప్రత్యేక బృందాల సేవలు**



**గుమ్మడిదల, జూన్ 28 (జనంసాక్షి):** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం గుమ్మడిదల మున్సిపాలిటీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు విజయవంతంగా వేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 2,521 మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. మధుకర్ తెలిపారు.

మున్సిపల్ చైర్మన్ శ్రీ చిన్న పాపని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ శ్రీమతి సంధ్యా గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి ప్రారంభించారు. ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి కుటుంబం సహకరించాలని వారు తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, పొదుపు సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఇంకా పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులకు సోమవారం, మంగళవారం ప్రత్యేక బృందాలు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు డాక్టర్ ఎస్. మధుకర్ తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీ చిన్న పాపని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ శ్రీమతి సంధ్యా గోవర్ధన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు

## హుస్నాబాద్ నుండి కొండం రాజ్‌పల్లికి బస్సు సేవలు ప్రారంభం,

**- కాంగ్రెస్ మండల యువజన నాయకులు శ్రీకాంత్ యాదవ్**




**నంగునూర్ జూన్ 28 (జనంసాక్షి):** హుస్నాబాద్ నుండి కొండం రాజ్ పల్లి కి బస్సు సేవలు ప్రారంభంఅయినందున మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాగు శ్రీకాంత్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.దివారం ఉదయం 7-15 గ్రామ ప్రజలతో కలిసి శ్రీకాంత్ యాదవ్ ఘనంగా బస్సుకు పూజలు చేశారు. కొండం రాజ్‌పల్లికి గ్రామానికి నుతనంగా ప్రారంభమైన బస్సు సేవల ద్వారా ప్రజలకు చాలా లాభం జరుగుతుందనీ నిత్యావసరలతో పాటు విద్య వైద్యం, కొరకు మరియు వ్యవసాయ పరికరాలు, విత్తనాలు పండించిన ధాన్యం, మరియు కూరగాయలను హుస్నాబాద్ కె తీసుకెళ్లే మా గ్రామ రైతులకు ప్రజలకు విద్యార్థులకు ఈ బస్సు సేవల ద్వారా ఎంతో మేలు జరుగుతుందనీ తెలిపారు.

బస్సు రాకముందు ఈ ప్రాంతానికి వెళ్లే ప్రజలకు ఎంతో తిప్పల అయ్యేదని మా ప్రజల తిప్పల అర్థం చేసుకో అడుగగానే స్పందించి మాకు బస్సు రవాణా ను ఏర్పాటు చెసిన బీసీ, మరియు రోడ్డు రవాణా శాఖ మంత్రి ప్రభాకర్ గౌడ్ కి, ఇందుకు సహకరించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి కి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లిహనుమంత రావు కి నంగునూర్ మండల మార్కెట్ కమీటి చైర్మన్ దేవులపల్లి యాదగిరి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు బండి తిరుపతి, ఉపాధ్యక్షులు కొలుపుల బాలకిషన్,5వ వార్డు మెంబర్ మ్యాక రజనీకాంత్ ప్రధాన కార్యదర్శి పెంతల తిరుపతి, మహేష్ యాదవ్ ఏళ్ల తిరుపతి, సాగర్ గ్రామ మహిళలు ,పెద్దలు పాల్గొన్నారు.

## పీర్ల పండుగతో రాజుకున్న పాత కక్షలు..!

**- రెండు రోజులుగా వరుస ఘర్షణలు**
**- గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం**



**మిడ్జిల్, జూన్28 (జనంసాక్షి):** మండలంలోని మసిగుండ్లపల్లి గ్రామంలో పీర్ల పండుగ సందర్భంగా ప్రారంభమైన చిన్నపాటి వివాదం పాత రాజకీయ విభేదాలను మళ్లీ తెరపైకి తెచ్చింది. రెండు రోజులుగా ఇరువర్గాల మధ్య వరుసగా దాడులు, ప్రతి దాడులు చోటుచేసుకోవడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసుల జోక్యంతో పరిస్థితి అదుపులోకి వచ్చినప్పటికీ, మళ్లీ ఘర్షణలు జరగడం కలకలం రేపుతోంది. పీర్ల పండుగ సందర్భంగా అలావ్ ఆడుతున్న సమయంలో దొడల శ్రీకాంత్, బూరమోని తిరుపతి మధ్య నిప్పులను కొట్టే విషయంలో మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసింది. అనంతరం ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు దాడులకు దిగడంతో పలువురికి గాయాలయ్యాయి. ఘటనాస్థలిలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయగా కొందరు పోలీసులపైనే తిరగబడ్డారు. ఈ ఘటనలో కానిస్టేబుల్ జగదీష్ తలకు గాయాలయ్యాయి.

ఇరువర్గాలు పోలీస్ స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదులు చేయగా కేసులు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే మరుసటి రోజు కూడా ఉద్రిక్తత కొనసాగింది. పాలు తీసుకుని ఇంటికి వెళ్తున్న బూరమోని శివశంకర్ను ప్రత్యర్థి వర్గానికి చెందిన వారు అడ్డగించి పండుగ రోజు జరిగిన గొడవపై ప్రశ్నిస్తూ ఆయనతో పాటు భార్యపై కూడా దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో మరోసారి ఇరువర్గాలు పోలీసులను ఆశ్రయించాయి.

గ్రామస్థుల సమాచారం మేరకు, గత సర్పంచ్ ఎన్నికల వరకు ఇరువర్గాలు సన్నిహితంగా ఉండేవని, ఎన్నికల అనంతరం రాజకీయ విభేదాలు వ్యక్తిగత శత్రుత్వంగా మారాయని తెలుస్తోంది. అప్పటి నుంచి తరచూ ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.

ఈ ఘటనల నేపథ్యంలో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన డీఎస్పీ వెంకటేశ్వర్లు ఇరువర్గాల వాదనలు విన్నారు. అధికార పార్టీ నాయకులు కూడా జోక్యం చేసుకుని శాంతి పాటించాలని సూచించినట్లు తెలిసింది. అనంతరం కీలక వ్యక్తులను ఎస్పీ కార్యాలయానికి తరలించి విచారించినట్లు సమాచారం. గ్రామంలో మరోసారి ఘర్షణలు జరిగే అవకాశం ఉందనే నేపథ్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు నిఘా పెంచినట్లు సమాచారం. గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించినట్లు తెలిసింది.

## పెద్ద శంకరంపేట కేజీబీవీ పాఠశాలలో గెస్ట్ అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం..

**- కేజివిబి ప్రిన్సిపల్ విజయ**

**పెద్ద శంకరంపేట, జూన్ 28 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గెస్ట్ అధ్యాపకుల కోసం అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని పెద్ద శంకరంపేట కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ విజయ ఆదివారం తెలిపారు. పేట కేజీవీబీలో ఇంగ్లీష్... నర్సింగ్ లెక్చరర్ 2 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆమె తెలిపారు. ఇంగ్లీష్ లెక్చరర్ పోస్ట్ కు ఎన్ని ఇంగ్లీష్ తో పాటు బీఈడీ పూర్తి చేసి ఉండాలని. నర్సింగ్ లెక్చరర్ పోస్టుకు బీఎస్సీ నర్సింగ్ చేసిన వారు అర్హులని ఆసక్తిగల అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు జులై రెండవ తేదీ వరకు పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని వివరించారు. వివరాల కోసం 7702076151 ఫోన్ నంబర్ ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

## రేజింతల్‌లో యువకుడు పాండు ఆత్మహత్య

**- అనుమానాస్పదంగా కేసు నమోదు చేసిన పోలీసులు**



**న్యాల్‌కల్, జూన్ 28, (జనంసాక్షి) :** ఓ యువకుడు ఆత్మహత్య..!? చేసుకున్న సంఘటన మండలంలోని రేజింతల్ గ్రామంలో చోటు చేసుకుంది. మృతుడు తల్లి బుచ్చమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై సుజిత్ తెలిపిన వివరాల ప్రకారం.. న్యాల్ కల్ మండలం, రేజింతల్ గ్రామానికి చెందిన పొట్ పల్లి తుకారం కుమారుడు పాండు (25) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుంటారు. మొహరం పండుగ సందర్భంగా మృతుడు పాండు (25) ఇంటి నుండి బయలుదేరి రాత్రి అయ్యేంతవరకు ఇంటికి తిరిగి రాకపోవడం తో.. కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా.. మృతుడు పాండు చరవాణిలో మాట్లాడుతూ.. నేను ఖాసింపూర్ వచ్చాను. తిరిగి ఉదయం తెల్లవారు జామున్నే ఇంటికి వస్తానని కుటుంబ సభ్యులకు వివరించాడు. రోజు వారీగా ఉదయం పొలానికి వెళ్లిన తల్లి బుచ్చమ్మ.. ఓ చెట్టుకు ఉరి వేసుకున్న తన కుమారుడు పాండు (25) మృతదేహాన్ని చూసి భర్త తుకారాం, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుడి తల్లి బిచ్చమ్మ ఫిర్యాదు మేరకు అనుమానస్పదంగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై సుజిత్ తెలిపారు.

## నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలు



**పుల్కల్, జూన్ 28(జనంసాక్షి):** నిండు జీవితానికి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని వైద్య అధికారులు సూచించారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రం పుల్కల్‌తో పాటు, ముదిమాణిక్యం, ఇసోజిపేట, ముద్దాయి పేట, పోచారం, సింగూర్, పెద్దారెడ్డిపేట తదితర గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించడం ఎంతో కీలకమని తెలిపారు. తల్లిదండ్రులు సమీపంలోని పోలియో కేంద్రాలకు చిన్నారులను తీసుకువెళ్లి రెండు చుక్కలు వేయించి, వారి ఆరోగ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## విజయవంతమైన పల్స్ పోలియో కార్యక్రమం

**అమరచింత, జూన్ 28 (జనంసాక్షి):** మండలంలో పల్స్ పోలియో టీకాల కార్యక్రమం ఆదివారం విజయవంతమైంది.

ఈ సందర్భంగా వైద్యశాఖ అధికారులు సిబ్బంది మాట్లాడుతూ మండలంలో జీరో నుండి ఐదు సంవత్సరాల వయసు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా కృషి చేయడం జరుగుతుందన్నారు,,

ఈ కార్యక్రమంలో వైద్యులు ఫయాజ్ ఆయా వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు ఏం రాజు, ఉషన్న, వేద విష్ణువర్ధన్, పి తిరుమలేష్, ఏం ఎల్ హెచ్ పి వైద్యులు ఝాన్సీ, ఏఎన్ఎం లక్ష్మి నరసమ్మ, ఆశ వర్కర్లు రషీదా బేగం, మేరీ, సుజాత, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## పోలియోను శతశాతం పూర్తి చేయాలి

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్**

**శివ్వంపేట జూన్ 28 (జనంసాక్షి):**
పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై శత శాతం పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నరేష్ పిలుపునిచ్చారు. శివంపేట మండలం పిల్లుట్ల గ్రామ వైద్య సబ్ సెంటర్ లో ఆదివారం జరిగిన 0-5 సంవత్సరాలు చిన్న పిల్లల పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి ఆయన హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అదేవిధంగా శివంపేట మండల వ్యాప్తంగా 0-5 సంవత్సరాల 4858 పిల్లలకు గాను 4702 పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ సాయి సౌమ్య తెలిపారు. మండల వ్యాప్తంగా 30 పోలియో బూతులు ఏర్పాటు చేసి, 17 మంది ఏఎన్ఎంలు, 38 ఆశా వర్కర్లు, 20 మంది అంగన్వాడీల ద్వారా తొలిరోజే 98 శాతం పోలియోను పూర్తి చేశామన్నారు. అందుకోసం చాకర్మెట్ల దేవస్థానం వద్ద ట్రాన్సిట్ పాయింట్, అలాగే ఉసిరిక పల్లి ఇటుక బట్టీ, సిమెంట్ ఇటుక ఫ్యాక్టరీ, అలాగే మండల పరిధిలోని రూప్లాతండాలో ఉన్న అనేక ఇటుక బట్టీల వద్ద మొబైల్ టీం ద్వారా ఆయా ప్రాంతాల్లో కూడా పోలియో చుక్కలను వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శ్రీనివాస్, ఇందిర, దేవరాజ్, సీనియర్ అసిస్టెంట్ రమేష్ వైద్య సిబ్బంది ఉన్నారు.

## సండే సందడిగా .. పోలియో కేంద్రాలు

**- 5095 చిన్నారులకు పోలియో చుక్కలు**



**పాపన్నపేట, జూన్ 28 (జనంసాక్షి):**
మండల వ్యాప్తంగా ఏడుపాయల, పాపన్నపేట ఆయా గ్రామాల్లో.. పాపన్నపేట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం పరిధిలో 2827 మంది, పొడ్చన్ పల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలో 2268 మంది చిన్నారులకు వైద్యాధికారులు, సిబ్బంది ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేశారు. 5 సంవత్సరాల లోపు చిన్నారులను వారి తల్లిదండ్రులు ఉదయం నుండే కేంద్రాలకు తీసుకు వచ్చారు. ఈనెల 29,30 తేదీలలో సైతం ఇంటి వద్దనే చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని మెడికల్ ఆఫీసర్లు తెలిపారు. వైద్య సిబ్బంది..ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ఈకార్యక్రమం సందడిగా సాగింది. వైద్యాధికారులు, అన్వర్, దీక్ష, సిబ్బంది చందర్, అలీ, సర్పంచులు.. పావని గౌడ్, శ్రీధర్, సిద్దప్ప, శేఖర్, ఏసు, సుశీల తదితరులు ఉన్నారు.

## నిండు జీవితానికి రెండే పోలియో చుక్కలు..



**గండీడ్, జూన్ 28 (జనంసాక్షి):** ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ సహకరించాలని కొమిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ దొంగల సుజాత, మాజీ జెడ్పిటిసి మాచారం శ్రీనివాస్ రెడ్డి, పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, మూడు రోజుల పాటు పోలియో చుక్కలు అందుబాటులో ఉంటాయని, అర్హులైన చిన్నారులందరికీ తప్పకుండా వేయించాలని తల్లి దండ్రులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మాచారం శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జంగాల వెంకటయ్య, ఉపసర్పంచ్ జంగాల భీమయ్య, బీఆర్ఎస్ నాయకుడు భూమా శ్రీనివాస్ రెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ మాతాను దర్శించుకున్న మంత్రి దామోదర రాజనర్సింహ





**వెల్దుర్తి, జూన్ 28 (జనంసాక్షి):** వెల్దుర్తి మండల కేంద్రంలో ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పర్యటించారు. వెల్దుర్తి గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ 11 వవార్షికోత్సవంలో మంత్రి పాల్గొనగా మంత్రికిపురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో కొలువైన రేణుక ఎల్లమ్మ మతాను మంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు ప్రశాంతకు నిలయాలన్నారు. అనంతరం 25 లక్షలవ్యయంతో వెల్దుర్తిలో నిర్మించిన మండల శాఖ గ్రంథాలయాన్ని మంత్రి ప్రారంభించారు. మంత్రికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్ వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆ దనపు జేసి నగేష్ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి జిల్లా గ్రంథాలయ సెక్రెటరీ మనోజ్ కుమార్ వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్ శ్రావణ్ పలు పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి సుధాకర్ గౌడ్ మల్లేశం నర్సింహారెడ్డి శేఖాగౌడ్, కిష్టాగౌడ్, భూపాల్ రెడ్డి తోట నరసింహులు అశోక్ గౌడ్ కృష్ణ చంద్ర గౌడ్ మోహన్ రెడ్డి అశోక్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ గౌడ సంఘం సభ్యులు లైబ్రరీ స్వామి సిబ్బంది పాల్గొన్నారు.

## చుక్కల మందుకు చక్కటి స్పందన



**మల్దకల్, జూన్ 28 (జనంసాక్షి):** మండలంలోని పోలియో చుక్కలు మందుకుచక్కటి స్పందన లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం జరిగిన పల్స్ పోలియో విజయవంతంగా ముగిసింది. అమరవాయి గ్రామంలో సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి గ్రామపంచాయతీ వద్ద చిన్నారులకు చుక్కల మందు వేసి ప్రారంభించారు. పెద్దపల్లిలో గ్రామ సర్పంచ్ శిరీష, కుర్తి రావులచెరువులో సర్పంచ్ భగవంతు, మేకల సొంపల్లిలో సర్పంచ్ జయరాములు, దాసరపల్లిలో సర్పంచ్ వెంకటేష్, బిజ్వారంలో సర్పంచ్ శైలజ రెడ్డి, మల్దకల్ మండల కేంద్రంలోని సర్పంచ్ చిట్టెమ్మ చిన్నారులకు చుక్కల మందు వేశారు. ఎద్దులగూడెం గ్రామంలో డాక్టర్ స్వరూప రాణి, సూపర్వైజర్ శ్రీధర్ పిల్లలకు చుక్కల మందు వేశారు. పాల్వాయి, ఎల్కూరు విఠలాపురం, తాటికుంట, సద్దలోనిపల్లి అడవిరావుల చెరువు, మంగంపేట, ఉలిగేపల్లి తదితర గ్రామాలలో పల్స్ పోలియో చుక్కల మందు వేశారు. ఆయా గ్రామాలలో ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు హెల్త్ సిబ్బంది గ్రామ సర్పంచులు హాజరై పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సోమ, మంగళ వారాలలో ఇంటింటికి వెళ్లి పిల్లలు తప్పిన వారికి చుక్కల మందు వేస్తారు.

## బిజెపిని పటిష్టం చేయాలి : నాగురావు నామాజీ



**నారాయణపేట జూన్ 28(జనంసాక్షి):** నారాయణపేట జిల్లాలో దళితులందరినీ ఏకం చేసి బిజెపిని పటిష్టం చేయాలని నూతనంగా నియమితులైన జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కృష్ణకు బిజెపి సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ, జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ సూచించారు. ఈ సందర్భంగా కృష్ణ నాగురావు నామాజీ, సత్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ను శాలువాతో సన్మానించారు. కాగా నూతన జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గా బాధ్యతలు చేపట్టిన కృష్ణ ను నాగురావు నామాజీ, సత్య యాదవ్ అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షుడుగా నియమించినందుకు రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని దళిత వర్గాల్లో మరింత పటిష్టం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్, సహాయ న్యాయవాది నందు నామాజీ, నారాయణపేట జిల్లా బీజేపీ కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, కౌన్సిలర్ కే. ప్రభాకర్, నాయకులు ఆశప్ప, ఎస్. విజయ్ కుమార్, గోపాల్ యాదవ్ ,బాబు, లక్ష్మణ్, దానపోల్ల కతలప్ప, కుమార్ పాల్గొన్నారు.

## విజయవంతమైన పల్స్ పోలియోకార్యక్రమం



**అమరచింత జూన్ 28 (జనంసాక్షి):** మండలంలో పల్స్ పోలియో టీకాల కార్యక్రమం ఆదివారం విజయవంతమైంది, ఈ సందర్భంగా వైద్యశాఖ అధికారులు సిబ్బంది మాట్లాడుతూ మండలంలో జీరో నుండి ఐదు సంవత్సరాల వయసు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా కృషి చేయడం జరుగుతుంది అని అన్నారు, పోలియో చుక్కలు వేసుకోకుండా చూడడానికి కృషి చేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో వైద్యులు ఫయాజ్ ఆయా వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు ఏం రాజు, ఉషన్న, వేద విష్ణువర్ధన్, పి తిరుమలేష్, ఏం ఎల్ హెచ్ పి వైద్యులు ఝాన్సీ, ఏఎన్ఎం లక్ష్మి నరసమ్మ,ఆశ వర్కర్లు రషీదా బేగం, మేరీ, సుజాత,పుష్ప, తదితరులు పాల్గొన్నారు,

## చెన్నిపాడు వాసికి
## రూ.5 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే విజయుడు



**మానవపాడు జూన్ 28(జనంసాక్షి):** చెన్నిపాడు గ్రామానికి చెందిన గౌస్ బి గారి శస్త్రచికిత్స కోసం రూ.5,00,000 విలువైన ఎల్ఓసీ ను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఆర్థిక ఇబ్బందులతో చికిత్స పొందలేని పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి... ఒక్కరికి గాయాలు



**మిడ్జిల్. జూన్ 28(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై హెచ్పి పెట్రోల్ బంక్ దగ్గర్లో ఆగి ఉన్న లారీకి బైక్ పై వెళ్తున్న అన్నదమ్ములు ఆదివారం మండల కేంద్రానికి వచ్చి ఇంటికి తిరిగి వెళుతున్న సమయంలో ఆగి ఉన్న లారీని వెనుక నుండి ఢీకొట్టడంతో మసిగుండ్లపల్లి గ్రామానికి చెందిన వడ్ల రాజేందర్ తీవ్రంగా గాయపడగ అతని అన్న శ్రీనుకు గాయాలయ్యాయి ఇరువురిని అంబులెన్స్ లో మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. రాజేందర్ ను మెరుగైన చికిత్స కోసం ఎమర్జెన్సీ వార్డులకు తరలిస్తున్న ప్రాణాలు కోల్పోయాడని గ్రామస్తులు తెలిపారు. సంఘటనపై ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## పల్స్ పోలియోతో ఆరోగ్యం పదిలం



**వడ్డేపల్లి, జూన్ 28(జనంసాక్షి):** చిన్నారులకు పోలియో చుక్కలు వెయడం వల్ల వారి ఆరోగ్యం పదిలంగా ఉంటుంది అని వడ్డేపల్లి మున్సిపాలిటీ కమీషనర్ అశోక్ రెడ్డి, చైర్ పర్సన్ మంజుల అన్నారు. ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమం సందర్భంగా మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయటం వల్ల చిన్నారుల్లో వారి భవిష్యత్తు లో అంగవైకల్యం రాకుండా అరికట్టవచ్చని అన్నారు. నిర్లక్ష్యం మాని రెండు చుక్కలు వేస్తే వందేళ్ల భవిష్యత్తు వారి సొంతమ్మన్నారు. ప్రతి 5 ఏళ్ల చిన్నారికి ఈ చుక్కలు అమృతమని, ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణానికి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైద్యశాక సిబ్బంది, అంగన్వాడిని సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఊరూరా పల్స్ పోలియో.. ఉత్సాహంగా హాజరైన సర్పంచులు

**న్యాల్‌కల్, జూన్ 28, (జనంసాక్షి):** “పోలియో రహిత సమాజంగా” మార్చేందుకు చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నూతనంగా ఎన్నికైన పలువురు సర్పంచులు, నాయకులు ఉత్సాహంగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. న్యాల్ కల్, మిర్జాపూర్ (బి) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ జైన్ అమృత్ రాజ్, డాక్టర్ జాకీర్ హుస్సేన్ ల పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాల వద్దకు చేరుకొని ఐదు సంవత్సరాలలోపు ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్య



సిబ్బంది, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, పలువురు స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాల ప్రతినిధులు హాజరై చిన్నారులకు రెండు పోలియో చుక్కలను వేశారు. న్యాల్ కల్, గుంజేట్టి, అత్నూర్, హద్నూర్, ముంగి, రేజింతల్, న్యామతాబాద్, మరియం పూర్, హుస్సెళ్ళి, తదితర గ్రామాల్లో.. సర్పంచులు అరుణ శ్రీనివాస్ రెడ్డి, దేశెట్టి పాటిల్, ప్రవీణ్ కుమార్, నాగలక్ష్మి కాశీనాథ్, రోహిత్,





శ్రీకాంత్ రెడ్డి, నాయకులు యాదవరావు పాటిల్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రామ మందిరం విరాళాల అవకతవకలపై ప్రధాని మోదీ మౌనం వీడాలి : సీపీఐ

**వనపర్తి రూరల్, జూన్ 28, (జనంసాక్షి):** అయోధ్య రామ మందిరం నిర్మాణానికి వచ్చిన విరాళాల వినియోగంలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాల నరసింహ డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తిలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి విజయరాములు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామ మందిర నిర్మాణం కోసం దేశ విదేశాల నుంచి వచ్చిన విరాళాల వినియోగంపై, హుండీ నగదు చోరీ ఘటనలపై ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో కేవలం సిట్‌తో సరిపెట్టకుండా సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఈ వ్యవహారంలో పూర్తి పారదర్శకత పాటించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలను యుద్ధం పేరుతో పెంచిన కేంద్ర ప్రభుత్వం, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గిన తర్వాత కూడా ధరలను తగ్గించకపోవడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. దేశంలో ప్రాంతీయ పార్టీలను బలహీనపరిచి ఏకపక్ష రాజకీయాలకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అలాగే సర్ ప్రక్రియ ద్వారా సామాన్య ప్రజల ఓట్ల తొలగింపునకు అవకాశం కలుగుతుందనే ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలైన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని



విమర్శించారు. రైతు భరోసా అమలులో స్పష్టత లేదని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై ప్రభుత్వం వివరాలు వెల్లడించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇళ్లు, ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. జూలై 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద, జూలై 10న జిల్లా కలెక్టరేట్‌ల వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే జూలై 10, 11, 12 తేదీల్లో వనపర్తిలో జరిగే ఉమ్మడి జిల్లా సీపీఐ రాజకీయ శిక్షణ తరగతులకు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, రమేష్, మోష, నరసింహశెట్టి, శ్రీహరి, గోపాలకృష్ణ, శేఖర్, శివకుమార్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన పల్స్ పోలియో కార్యక్రమం

**- జిల్లా ఇమ్యునైజేషన్, వైద్యాధికారి డాక్టర్. సురేష్ బాబు**



**తెలకపల్లి, జూన్28, (జనంసాక్షి):** మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు చుక్కలతో పోలియో బారిన పడకుండా చిన్నారులు నిండు జీవితం అనుభవిస్తారని, పోలియో రహిత సమాజం కోసం ప్రతి కృషి చేయాలని అన్నారు. మండల పరిధిలోని తెల్కపల్లి, పెద్దూరు, బొప్పల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పరిధిలో 33 పల్స్ పోలియో కేంద్రాల్లో 4,944 మంది 0 నుండి ఐదేళ్ల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు పంపిణీ చేశామని తెలిపారు. ఆదివారం ఉదయం తెల్కపల్లి పీ.హెచ్.సీ, తెల్కపల్లి బస్టాండ్ లో పోలియో వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. తెల్కపల్లి బస్టాండ్ ట్రాన్సిట్ పాయింట్, బూత్ నంబర్ 1 ఎమ్మార్సీ భవనం, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్, ఉప సర్పంచ్ వారణాసి శ్రీనివాసులు, సింగిల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య, వార్డు సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు వీర్ పాల్, యశోద హెల్త్ అసిస్టెంట్లు రవీందర్ రావు, సందీప్ రెడ్డి, రమేష్ రెడ్డి, ఫార్మాసిస్ట్ సాయి రామ్, ల్యాబ్ టెక్నీషియన్ రామాంజనేయులు గౌడ్, ఎఎన్ఎంలు కవిత, పుష్ప, శ్రీదేవి , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో
## ఘనంగా పోలియో చుక్కల కార్యక్రమం



**కేటీదొడ్డి, జూన్ 28(జనం సాక్షి):** మండల పరిధిలోని ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ఈరోజు మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు మరియు ముఖ్య కూడళ్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాల ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండల కేంద్రంలోని ప్రధాన కేంద్రంలో వివిధ గ్రామాల సర్పంచ్ ల చేతుల మీదుగా ఈ కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఒక్క చైల్డ్ కూడా మిస్ కాకుండా వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవడమే మా ధ్యేయం. ఇందుకోసం ముందస్తు ప్రణాళికతో ప్రత్యేక బూత్‌లను ఏర్పాటు చేశాం. వలస కార్మికుల పిల్లలు, ఇటుక బట్టీలు, బస్టాండ్ల పరిసరాల్లో ఉండే చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగింది.
ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు చురుగ్గా పాల్గొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈరోజు పోలియో చుక్కలు వేయించుకోలేక పోయిన చిన్నారుల కోసం రేపు, ఎల్లుండి (సోమ, మంగళవారాల్లో) ఆరోగ్య సిబ్బంది నేరుగా ఇళ్లకు వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుండి పల్స్ పోలియో

**- ఐదేండ్ల లోపు ప్రతి చిన్నారులు పోలియో చుక్కలు ఖచ్చితంగా వేయించుకోవాలి: ఎస్సీ సెల్ డిపార్టుమెంట్ చెర్మన్ బి,వెంకటయ్య**

**గుండుమాల్ జూన్ 28(జనంసాక్షి):** రాష్టవ్యాప్తంగా ఆదివారం నుంచి పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం కానుంది. 0-5 ఏళ్లలోపు చిన్నారులకు రెండు చుక్కల బైవేలెంట్ ఓరల్ పోలియో వ్యాక్సిన్ ను వేయనున్నారు.గుండుమాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, అంగన్వాడి స్టాప్ తో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ శ్రీశైల నర్సిములు యాదవ్, మాజీ ఎంపీపీ మధుకర్ రావు, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఐదేండ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, ప్రతి చిన్నారి ఆరోగ్యమే దేశ భవిష్యత్తు, రెండు పోలియో చుక్కలతో జీవితాంతం రక్షణ, అని వ్యాక్సిన్ ఆవశ్యకత పై అవగాహన కల్పించారు.

గుండుమాల్ మండల పరిధిలోని ముదిరెడ్డి పల్లి గ్రామములో పల్స్ పోలియో కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా ఎస్సి సెల్ డిపార్టుమెంట్ చెర్మన్ బి వెంకటయ్య మాట్లాడుతూ "పోలియో రహిత భారతదేశం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలి. 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించడం మనందరి సామాజిక బాధ్యత. రెండు చుక్కల పోలియో వాక్సిన్ మన పిల్లల జీవితాన్ని, అంగవైకల్యం లేని భవిష్యత్తును కాపాడుతుంది.



ఆరోగ్యవంతమైన సమాజమే అభివృద్ధికి పునాది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎస్ విక్రమ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బందేరి దేవమ్మ కృష్ణయ్య, ఉప సర్పంచ్ సత్యం, అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బోగారం గ్రామంలోని సబ్ సెంటర్ కేంద్రంలోని గ్రామ సర్పంచ్ శేఖర్ గౌడ్, ఎ ఎన్ ఎం వాణి శ్రీ సమక్షంలో ఐదేండ్ల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేయించారు. ఆదివారం అందుబాటులో లేని పిల్లలకు జూన్ 29, 30 తేదీన ఇంటింటికి తిరిగి మిగిలిన చిన్నారులకు పోలియో చుక్కలను వేయాలని గ్రామ సర్పంచ్ పి ఎహ్ సి కేంద్ర సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సాయప్ప, అంగన్వాడీ టీచర్ శమంత, ఆశ వర్కర్ చంద్రకళ, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.ముదిరెడ్డిపల్లి గ్రామంలో పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న ఎస్సీ సెల్ డిపార్టుమెంట్ చెర్మన్ బి వెంకటయ్య బొగరం గ్రామంలో పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ శేఖర్ గౌడ్

## నాగర్ దొడ్డిలో పోలియో చుక్కల వేసిన సర్పంచ్



**మల్దకల్ జూన్ 28 (జనంసాక్షి):** మండల పరిధిలోనినాగర్ దొడ్డి గ్రామంలోని ఆదివారం అంగన్‌వాడీ కేంద్రం, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కల పంపిణీకి గ్రామ సర్పంచ్ కె.వెంకటేశ్వరమ్మ స్వయంగా పాల్గొని, చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూగ్రామంలోని ఐదేళ్లలోపు పిల్లల తల్లిదండ్రులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని,తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పిల్లలను తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, వనజాక్షి,ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 2లక్ష 50 వేల ఎల్ ఓసి లెటర్ అందజేత



**మల్దకల్, జూన్ 28 (జనంసాక్షి):** జోగులాంబగద్వాల జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఆదివారం మల్దకల్ మండలం అమరవాయి గ్రామానికి చెందిన ఊరబాయి మునెమ్మకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్ష 50 వేలు రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతిచేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అమరవాయి గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి,చిన్నపాడు సర్పంచ్ సవరన్న,సీనియర్ నాయకులు రమేష్ నాయుడు,గోపాల్ రెడ్డి, కోతులగిద్ద రంగస్వామి, కురుమన్న,వెంకటేష్, పరుశరాముడు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి చిరునవ్వే దేశ భవిష్యత్తు

**- గోపాలపేటలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం**

**- పాల్గొన్న సర్పంచ్ స్వప్న భాస్కర్**

**గోపాలపేట, 28 జూన్ (జనంసాక్షి):** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా గోపాలపేట గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కర్రోళ్ల స్వప్న చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రుల బాధ్యత అని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. "రెండు చుక్కలు... పోలియోకు శాశ్వత రక్షణ" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

శిశువుకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన వైద్య అధికారులు తల్లిదండ్రులు నిఖిల్-సింధులకు అభినందనలు.. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని పిలుపు. గోపాలపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారి తల్లిదండ్రులు నిఖిల్, సింధు దంపతుల బిడ్డకు మొదటి పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.



ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, 0 నుండి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, ఇప్పటికే టీకాలు వేయించుకున్న పిల్లలకు కూడా ఈ చుక్కలు అవసరమని తెలిపారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి తల్లిదండ్రి భాగస్వామి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొని పోలియో చుక్కల ప్రాముఖ్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి సహకరించిన నిఖిల్-సింధు దంపతులను వైద్య సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ నాయకులు కొంకి వెంకటేష్, పీహెచ్‌సీ వైద్యాధికారి డా. చాంద్ పాషా, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలియోపై విజయం... ప్రతి చిన్నారికి రక్షణే లక్ష్యం

**- బుద్ధారంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమానికి శ్రీకారం**

**- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన వార్డు సభ్యురాలు పావని శ్రావణ్ కుమార్**



**గోపాలపేట, జూన్ 28 (జనంసాక్షి):** దేశాన్ని పోలియో రహితంగా నిలబెట్టే మహత్తర లక్ష్యంతో నిర్వహిస్తున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా గోపాలపేట మండలం బుద్ధారం గ్రామంలో ఆదివారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం, జడ్పీహెచ్‌ఎస్ కేంద్రాల్లో ఐదేళ్లలోపు చిన్నారులకు వార్డు సభ్యురాలు పావని శ్రావణ్ కుమార్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పోలియో చుక్కలే రక్షాకవచం" అని పేర్కొన్నారు. ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించకుండా మిగిలిపోకూడదని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ వైద్య సిబ్బందికి సహకరించి, పోలియో రహిత భారత నిర్మాణంలో ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు మమత, పద్మ, ఆశా కార్యకర్తలు వనజ, భారతి, అరుణ, పద్మ, ఇందిర పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. గ్రామంలోని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## జములమ్మ క్షేత్రంలో ఆధ్యాత్మిక శోభ..

**- తెలంగాణ సాధు పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా 'మహాజన శక్తి'**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 28 (జనం సాక్షి) గద్వాల నియోజకవర్గంలోని నడిగడ్డ ఇలవేల్పుగా ప్రసిద్ధి చెందిన జమ్మిచేడు జములమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో తెలంగాణ సాదు పరిషత్ ఆధ్వర్యంలో మహాజన శక్తి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సాధువులు, హిందూ సామాజిక వర్గాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా తెలంగాణ సాదు పరిషత్ అధ్యక్షుడు శంకర్ స్వామీజీ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛను కల్పించిందని, హిందూ దేవాలయాలలో దర్శనం చేసుకునే హక్కు భక్తులందరికీ ఉందని పేర్కొన్నారు. ఇటీవల మల్దకల్ మండలంలోని మద్దెలబండ గ్రామంలో తనను పోలీసులు నిర్బంధించిన ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ, సంబంధిత అంశంపై అధికారులు చట్టబద్ధంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అలాగే జములమ్మ అమ్మవారిపై భక్తులకు ఉన్న విశ్వాసాలను గౌరవించాలని, ఆలయ సంప్రదాయాలు, ఆచారాలను పరిరక్షిస్తూ




హిందూ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హిందువులందరూ పరస్పర సహకారం, సామరస్యంతో సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వేదయోగి మహారాజ్, ఆత్మరామస్వామి, సి.వి.ఆర్. ప్రసాద్ జీ, డాక్టర్ పురుషోత్తం, కీర లింగేశ్వర స్వామి, ప్రియా చౌదరి తదితరులు పాల్గొన్నారు. విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు, స్థానిక హిందూ బంధువులు మరియు వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం మొత్తం ధార్మిక విలువలు, సామాజిక ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణ వంటి అంశాలపై చర్చలతో సాగింది.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం : చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి



**కల్వకుర్తి,జూన్ 28,(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని డీసీసీ స్పోక్స్‌పర్సన్ చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన,ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చిత్తరి ఎల్లమ్మ శ్రీనివాస్,జేపీ, సందీప్, అంగన్‌వాడీ టీచర్ సుజాత,ఆశా వర్కర్లా సీనా,కాలనీవాసులు పాల్గొన్నారు.ఈకార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు స్థానికులు నిర్వాహకులను అభినందించారు.

# గోవర్ధన్‌కు ఘన సన్మానం చేసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి,జూన్ 28,(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియమితులైన కల్వకుర్తి మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ ని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని గోలి శ్రీనివాస్ రెడ్డి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో గోవర్ధన్‌కు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతి కోసం మరింత కృషి చేసి, ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు.కొండూరు గోవర్ధన్ నియామకం కల్వకుర్తి ప్రాంతానికి గౌరవకారణమని పలువురు నాయకులు పేర్కొన్నారు.ఆయనకు లభించిన ఈ పదవి ద్వారా సమాజ సమస్యల పరిష్కారానికి మరింత బలమైన వేదిక లభిస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్,జిల్లా నాయకులు నాగులు నాయక్,మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ పవన్‌కుమార్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాష్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోపాల్ రెడ్డి శత జయంతి వేడుకల్లో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.. ఘన నివాళులు

**- కల్వకుర్తి అభివృద్ధికి గోపాల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం**

**- యువతకు క్రీడాస్ఫూర్తి సందేశం**



**కల్వకుర్తి,జూన్ 28,(జనంసాక్షి):** కల్వకుర్తి మండల ప్రజా పరిషత్ ఆవరణలో నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షుడు, మాజీ డీసీసీ చైర్మన్ స్వర్గీయ ధ్యాప గోపాల్ రెడ్డి శత జయంతి ఉత్సవాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.గోపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు.ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడిగా కొనియాడారు.అనంతరం వందేమాతరం ఫౌండేషన్, గోపాల్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైక్లింగ్ పోటీల్లో పాల్గొని యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.పోటీల్లో పాల్గొన్న యువతను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్' విధానంలో ఓటు నమోదు చేయండి



**పెబ్బేరు, జూన్ 28 (జనంసాక్షి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సర్ విధానంలో ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేయాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వి.దిలీప్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పెబ్బేరు 12, 3,వ వార్డులో సర్ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, బిఎల్ఓ లతో పాటు వార్డ్ కౌన్సిలర్లు, సౌజన్య దిలీప్ రెడ్డి, తోక హరి శంకర్ నాయుడు, మంగరాయి మన్యం, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒకే దేశం, ఒకే ఓటు విధానంలో ఓటు హక్కు నమోదు జరుగుతుందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. వార్డులలో ప్రజలను ఓటు పై చైతన్యం కల్పించారు. ఓటు నమోదు ఫారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

# విజయవంతంగా పోలియో వ్యాక్సినేషన్



**జడ్చర్ల, జూన్ 28 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణంలో పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం ఆదివారం విజయవంతమైంది. పోలియో రహిత సమాజమే లక్ష్యంగా మొత్తం 32 కేంద్రాల్లో పకడ్బందీగా పోలియో చుక్కలు వేశారు. బాదేపల్లి గాంధీ చౌక్, రైల్వే స్టేషన్, బస్టాండ్ వంటి ప్రధాన కూడళ్లతో పాటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో బూత్‌లు ఏర్పాటు చేశారు. నక్కల బండ తండా, కావేరమ్మపేటతో సహా అన్ని ప్రాంతాల్లో వ్యాక్సినేషన్ సజావుగా సాగింది. ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది కృషి, ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమం ఆటంకాల్లేకుండా ముగియడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఘనంగా ధ్యాప గోపాల్ రెడ్డి శత జయంతి ఉత్సవాలు

**- కల్వకుర్తిలో విగ్రహ ప్రతిష్ఠాపన - ప్రజాసేవలను స్మరించుకున్న నాయకులు**

**- నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే కసిరెడ్డి**





**కల్వకుర్తి,జూన్ 28,(జనంసాక్షి):** మాజీ శాసనసభ్యులుస్వర్గీయ ధ్యాప గోపాల్ రెడ్డిశత జయంతి ఉత్సవాలు కల్వకుర్తిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ధ్యాప గోపాల్ రెడ్డి విగ్రహాన్ని ప్రజాప్రతినిధులు ఆవిష్కరించి నివాళులర్పించారు.అనంతరం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి,ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డికలిసి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యాప గోపాల్ రెడ్డిప్రజల సంక్షేమం, రైతాంగ అభివృద్ధి,విద్యా విస్తరణ మరియు నియోజకవర్గ పురోగతికి చేసిన కృషి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.కల్వకుర్తి ప్రాంత అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో కీలకమైందని,ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే నాయకుడిగాధ్యాపగోపాల్ రెడ్డి గుర్తుండిపోతారని కొనియాడారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పల్స్ పోలియో కార్యక్రమానికి శ్రీకారం...**

పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల,ప్రభుత్వ పాఠశాల,ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డిఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో ప్రారంభించిన వార్డు కౌన్సిలర్



**మక్తల్, జూన్ 28 (జనంసాక్షి):** మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి స్థానిక వార్డు కౌన్సిలర్ అల్మారి పావని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించి పోలియో మహమ్మారిని శాశ్వతంగా తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ శాలం, డాక్టర్ తిరుపతి, యాదగిరి, ఏఎన్ఎం సుధ, ఆశా వర్కర్ మహేశ్వరి, సత్యనారాయణ ,ఆనంపల్లి రమేష్, దామరగిద్ద రాము సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**రాజాపూర్, జూన్28 (జనంసాక్షి):** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్ లు బాధ్యత గా పోలియో చుక్కల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రతి ఒక్కరూ లక్ష్యంగా ఉండాలని అన్నారు గ్రామంలో 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి, వారి ఆరోగ్యకరమైన భవిష్యత్ కు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి, ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో ప్రతి ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా పోలియో చుక్కలు వేయించుకొని ఆరోగ్యాకరమైన గ్రామంగా ఉండాలని సర్పంచ్ అన్నారు. తిర్మలాపూర్ సర్పంచ్ బంగారి సంతోష వెంకటేష్, డాక్టర్ సాధన మేడం, డీసీసీ ఉపాధ్యక్షులు పోలేపల్లి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ మాజీ డిప్యూటీ సర్పంచ్ రాజు నాయకులు లింగం ఆశ వర్కర్లు సరోజ, శోభ గోపాల్ రాధాకృష్ణ కుర్మయ్య ప్రవీణ్ అంజయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాల



**మక్తల్, జూన్ 28 (జనంసాక్షి) :** పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మక్తల్ మున్సిపల్ చైర్‌పర్సన్ వాకిటి మానస హన్మంతు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నారాయణపేట జిల్లా మక్తల్ బస్టాండ్ వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సిద్దప్పతో కలిసి ఆమె చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించి, ఈ మహమ్మారిని శాశ్వతంగా తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. రెండు పోలియో చుక్కలు నిండు జీవితానికి రక్షణ ఇస్తాయని, ఇవే చిన్నారులకు అంగవైకల్యం కలగకుండా కాపాడుతాయని పేర్కొన్నారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు బాధ్యతగా ఐదేళ్లలోపు పిల్లలందరికీ విధిగా చుక్కల మందు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కట్టా సురేష్ కుమార్ గుప్తా, కర్ని పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ తిరుపతి, వైద్య సిబ్బంది శ్రీధర్, యాదగిరి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాలెంలో పోలియో చుక్కల కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ రామకృష్ణ, వైద్యాధికారి డాక్టర్ ఎం ప్రియాంక



**నాగర్ కర్నూల్, జూన్ 28 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా భాగస్వాములు కావాలని గౌరవ గ్రామ ప్రథమ పౌరులు సర్పంచ్ బోనాసి రామకృష్ణ, ఉపసర్పంచ్ గోవిందు శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్‌లు పిలుపునిచ్చారు. గ్రామంలోని రచ్చకట్ట వద్ద మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉన్న పోలియో భూతలలో పోలియో చుక్కలు వేసి ప్రారంభించిన గ్రామ పెద్దలు సర్పంచ్ ఉప సర్పంచ్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఎం ప్రియాంక మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాలలోపు వయసు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పల్స్ పోలియో చుక్కలు చిన్నారులకు జీవితాంతం రక్షణ కవచంలా నిలుస్తాయని చిన్నారుల ఆరోగ్యవంతమైన జీవితానికి బంగారు భవిష్యత్తుకు తోడ్పడుతుందని ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం పోలియో రహిత భారతదేశం కోసం ప్రతి చిన్నారికి పోలే చుక్కలు వేయించాలనిసూచించారు. పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలను రెండు టీములుగా విభజిస్తూ ఏ ఒక్కరు కూడా మిస్ కాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు వైద్యాధికారి తెలిపారు అదేవిధంగా బస్టాండ్ లో ట్రాన్సిట్ పాయింట్ ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు ఇటుక బట్టీలు కర్మాగారాలు ప్రాజెక్టుల వద్ద పనిచేసే వారికి సంచార జీవితం గడుపుతూ, ఉండేవారికి ప్రత్యేకమైన మొబైల్ టీం ఏర్పాటు చేసినట్లు డాక్టర్ తెలియజేశారు. భారతదేశం పోలియో రహిత దేశం కానీ ఇంకా కొన్ని దేశాలలో పోలియో ఇప్పటికీ ఉంది ప్రజలు అక్కడి నుండి ఇక్కడికి ఇక్కడి నుండి అక్కడికి వెళ్తారు కాబట్టి మళ్లీ తిరిగి రావచ్చు కాబట్టి మీ పిల్లలకు రక్షణ కల్పించడంలో ఎలాంటి తప్పులు చేయవద్దని పోలియో మోతాదు రెండు చుక్కలు ప్రతిసారి వేయించి పోలియోపై విజయం సాధించడంలో దేశానికి తోడ్పడగలరని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కూన గోవర్ధన్, ఏఎన్ఎంలు పి మల్లికా, సరస్వతి, జూనియర్ అసిస్టెంట్ చందు, ఆశా వర్కర్లు పార్వతి, వరలక్ష్మి, షమీం, దున్న విజయలీల, జయమ్మ, అంగన్వాడీ టీచర్లు నర్వ ప్రభావతి, పెంటమ రాజు ,శశికళ గ్రామ మాజీ వార్డు సభ్యులు సొప్పరి రాములు గ్రామ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా

## పోలియో చుక్కలు వేయించాలి : డాక్టర్ నవ్య



**కొత్తకోట, జూన్ 28, (జనంసాక్షి):** కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ఆదివారం 9వ అంగన్‌వాడీ కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ నవ్య, 3వ వార్డు కౌన్సిలర్ మురళి యాదవ్ కలిసి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్య మాట్లాడుతూ... దేశాన్ని పోలియో రహితంగా నిలుపుకోవాలంటే ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. పోలియో చుక్కలు వేయించడం ద్వారా చిన్నారులను అంగవైకల్యం బారిన పడకుండా కాపాడవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా సమీప అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలకు తీసుకువచ్చి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 9వ అంగన్‌వాడీ టీచర్లు సావిత్రి, అన్నపూర్ణ, ఆశా వర్కర్ చంద్రకళ, కాంగ్రెస్ నాయకులు పాపాయి గారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించండి..



**మహమ్మదాబాద్, జూన్ 28 (జనంసాక్షి):** పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ సహకరించాలని,ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని,ఆముదాలగడ్డ తండా సర్పంచ్ రామచందర్ నాయక్ పిలుపునిచ్చారు.ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిండు జీవితానికి రెండే పోలియో చుక్కలు"అనే నినాదాన్ని ప్రతి తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్ ఎన్.లక్ష్మి,ముకుందం, గ్రామపెద్దలు, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్‌లో పీఎం శ్రీ పాఠశాల అడ్మిషన్లు ప్రారంభం

**శ్రీరంగాపూర్, జూన్ 28 (జనంసాక్షి):** శ్రీరంగాపురంలోని పి ఎం శ్రీ మండల పరిషత్ ఆధునిక పాఠశాల ఇంగ్లీష్ మీడియం 2026 27 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది ప్రీ ప్రైమరీ తరగతులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. గురుకుల కోచింగ్ 4వ తరగతి విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్ష కోసం ప్రత్యేక కోచింగ్ ప్రారంభించారు. అనుభవాలు ఉన్న అధ్యాపకులచే ఉత్తమ మార్గదర్శకత్వము సహకారం అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఉచిత వసతులు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ వర్క్ బుక్ టై బెల్టు షూస్ తో పాటు రాగి మాల్ట్ మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తున్నారు. ఆధునిక విద్యా కంప్యూటర్ ఆధారిత ఏ ఎక్స్‌ఎల్ ప్రోగ్రాం ఇంటలిజెన్స్ పై?? ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. లర్నింగ్ టు లీడింగ్ టుమారో అనే పాఠశాల నినాదం. విద్యా విధానంలో ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ ఒత్తిడి లేని విద్య సర్వతో ముఖాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అడ్మిషన్ల కోసం సంప్రదించవలసిన చిరునామా రాజు టీచర్ 9573262131జి.యెల్లస్వామి బిఎస్పి నాగర్ కర్నూల్ ఇన్చార్జి, దేవుని శ్రీనివాస్ బీఎస్పీ వనపర్తి జిల్లా కోశాధికారి ఈ అవకాశాన్ని (PMSHRI MPPS )పాఠశాలల్లో మీ యొక్క పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అడ్మిషన్లు త్వరపడండి అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సేవా సంకల్ప కేంద్రాలుగా జిల్లా బిజెపి కార్యాలయాలు నితిన్ నబీన్

**- వనపర్తిలో బీజేపీ నూతన జిల్లా కార్యాలయం ప్రారంభం**

**వనపర్తి బ్యూరో, జూన్ 28 (జనంసాక్షి):** తెలంగాణలో భారతీయ జనతా పార్టీ సంస్థాగత బలోపేతానికి మరో ముందడుగుగా రాష్ట్రవ్యాప్తంగా 9 నూతన జిల్లా పార్టీ కార్యాలయాలను ఆదివారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఇందులో వనపర్తి జిల్లా బీజేపీ నూతన కార్యాలయాన్ని పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన జిల్లా కార్యాలయాలు కేవలం పరిపాలనా కేంద్రాలు మాత్రమే కాకుండా పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసే సేవా సంకల్ప కేంద్రాలుగా, కార్యకర్తలకు శిక్షణా వేదికలుగా, ప్రజాసేవకు మార్గదర్శక కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. “దేశం మొదట (నేషన్ ఫస్ట్) పార్టీ తర్వాత( పార్టీ నెక్స్ట్) , స్వయం చివర (సెల్ఫ్ లాస్ట్ )” అనే సిద్ధాంతంతో పనిచేసే ప్రతి బీజేపీ కార్యకర్తకు ఈ కార్యాలయాలు మరింత స్ఫూర్తిని, సేవా నిబద్ధతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 140 కోట్ల మంది భారతీయుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, అభివృద్ధి చెందిన భారత నిర్మాణ లక్ష్యంతో దేశాన్ని ముందుకు నడిపిస్తోందని తెలిపారు. తెలంగాణకు బీజేపీ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందని పేర్కొంటూ, 1984 లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా పార్టీ గెలిచిన రెండు స్థానాల్లో ఒకటి తెలంగాణకు చెందినదేనని గుర్తు చేశారు. అందువల్ల బీజేపీ బయటి పార్టీ అనే ప్రచారం చారిత్రక వాస్తవాలకు విరుద్ధమని స్పష్టం చేశారు. పార్టీ ఎదుగుదలకు కృషి చేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తల సేవలను ఈ సందర్భంగా స్మరించి వారికి అభివాదం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ అధ్యక్షత వహించగా, రాష్ట్ర కార్యదర్శి కర్ణం పర్ణిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర నాయకులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి, సుబ్బిరెడ్డి రెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెంటంపల్లి పురుషోత్తం, కేతూరి బుడ్డన్న, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షురాలు అనుజ్ఞా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అలివేలు, మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ, కుమారస్వామి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భాశెట్టి శ్రీనివాసులు, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, వార్డు కౌన్సిలర్లు నిర్మల, విజయ్, జిల్లా కార్యదర్శి కాటమోని కృష్ణగౌడ్, ఎస్సీ మోర్చా నాయకుడు కుమార్, పట్టణ, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఎస్ఓ బదిలీతో సరిపోదు?

**- వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి : రాచాల డిమాండ్**



**వనపర్తి రూరల్, జూన్ 28, (జనంసాక్షి):** వనపర్తి జిల్లాలో ధాన్యం మాయానికి బాధ్యుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న డీఎస్ఓ కాశీ విశ్వనాథ్‌ను కేవలం బదిలీ చేయడం సరిపోదని, ఆయనపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు, కేటాయింపుల్లో జరిగిన అక్రమాలపై బీసీ పొలిటికల్ జేఏసీ నిరంతరం పోరాటం చేయడంతోనే అధికారులు స్పందించి డీఎస్ఓను బదిలీ చేశారని పేర్కొన్నారు. అయితే ఇది కంటి తుడుపు చర్యగా కాకుండా, ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో అవినీతి, అక్రమాలకు పాల్పడే అధికారులు, ప్రజాప్రతినిధులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించిన ఆయన, ప్రజల సహకారంతో అవినీతికి వ్యతిరేకంగా తమ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని తెలిపారు. అలాగే, తమ ఉద్యమానికి అండగా నిలిచిన జిల్లా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జీడిపల్లి గ్రామ సర్పంచ్ ఆంజనేయులుతో ఇంటర్వ్యూ



**కల్వకుర్తి,జూన్ 28,(జనంసాక్షి):**

– జీడిపల్లి గ్రామ అభివృద్ధి నా లక్ష్యం.....!

**జనంసాక్షి:** మీ పేరు ఏమిటి,మీ ఊరు పేరు

**సర్పంచ్:** నా పేరు కె ఆశీజనేయులు నాది జీడిపల్లి గ్రామం

**జనంసాక్షి:** జీడిపల్లి గ్రామంలో మీ హోదా ఏమిటి?

**సర్పంచ్:** ప్రస్తుతం జీడిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఉంటున్నాను

**జనంసాక్షి:** గ్రామ అభివృద్ధి పై మీరు సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామంలో చేసిన ముఖ్యమైన అభివృద్ధి పనులు ఏమిటి?

**గ్రామ సర్పంచ్:** నేను పదవి చేపట్టిన తర్వాత గ్రామంలో ముఖ్యంగా వీధిలైట్ల యొక్క సమస్యను, మురుగు నీటి సమస్యను,త్రాగునీటి సమస్యను, పారిశుద్ధ్యం పరిసరాలు శుభ్రంగా ఉంచడంలో గ్రామ సిబ్బందితో మాట్లాడి పనులు చేయించడం జరిగింది.

మా గ్రామంలో ఎప్పటినుండే ఉన్న తాగునీటి సమస్యపై గ్రామంలో ఉన్న ప్రతి సింగిల్ ఫేస్ మోటర్ ను బాగు చేయించడం జరిగింది.మా గ్రామ పంచాయతీలో ఉన్న స్కూల్ కి కావలసిన మౌలిక సదుపాయాలను,త్రాగునీటి సమస్యను,బిల్డింగ్ మొత్తానికి పెయింటింగ్ వేయించడం జరిగింది. మా గ్రామ పంచాయతీలో ఉన్న దేవాలయం కి గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమం లేకుండే నేను సర్పంచిగా అయిన తర్వాత గ్రామంలో ఉన్న హనుమాన్ దేవస్థానానికి పెయింటింగ్ వేయించడం జరిగింది.మా గ్రామంలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీకి చెందిన ప్రజలకి వరికు ఒక ఎస్సి బిల్డింగ్ కట్టించడం జరిగింది

**జనంసాక్షి:** ప్రస్తుతం గ్రామం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఏమిటి?

**గ్రామ సర్పంచ్:** నా గ్రామంలో ప్రస్తుతం రోడ్లపైకి మురుగునీటి సమస్య ప్రథమంగా ఉన్నది.

**జనంసాక్షి:** ఆ సమస్యల పరిష్కారానికి మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

**గ్రామ సర్పంచ్:** మా గ్రామ పంచాయతీలో ఉన్న మురుగునీటి సమస్యకు పరిష్కారంగా అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయుటకు ఆరు లక్షల వ్యయంతో నిర్మించడం జరుగుతుంది.

**జనంసాక్షి:** గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సౌకర్యాలు ఎలా ఉన్నాయి?

**గ్రామసర్పంచ్:** మా గ్రామ పంచాయతీలో ప్రస్తుతం రోడ్లు మంచినీటి సమస్యలు లేవు కానీ మురుగునీటి సమస్య అధికంగా ఉంది.